వికలాంగులకు సెక్రెడ్ సంస్థ అందిస్తున్న సేవలు భేష్

కార్యక్రమంలో మాట్లాడుతున్న
కెనడా దేశం ప్రతినిధి డేవిడ్

తుగ్గలి, నవంబర్ 23, (ప్రభన్యూస్) : ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వికలాంగుల అభివృద్ధి కోసం సెక్రెడ్ సంస్థ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కెనడా దేశానికి చెందిన ప్రతినిధులు డేవిడ్ అన్నారు. తుగ్గలిలోని సెక్రెడ్ కార్యాలయంలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న శిక్షణ తరగతులను కెనడా దేశానికి చెందిన ప్రతినిధులు డేవిడ్ డెబిలు పరిశీలించారు. ఈప్రాంతంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్క సెక్రెడ్ సంస్థ మాత్రమే గుర్తించి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో సామాజిక ఆధారిత పునరావాసాన్ని వికలాంగులకు కల్పించేందుకు ఈసంస్థ కృషి చేస్తుందన్నారు. వికలాంగులను గ్రూపులుగా ఏర్పాటుచేసి మండల స్థాయిలో సమాఖ్యలు ఏర్పాటుచేసి వారికి ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చేసేందుకు ఈసంస్థ కృషి చేస్తుందన్నారు. రాయలసీమ, అనంతపురం జిల్లాల్లో 24 మండలాల్లో వికలాంగుల అభివృద్ధికి సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సెక్రెడ్ సంస్థ డైరెక్టర్ సిసి.తిప్పన్న, సమాఖ్య అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, సంస్థ ప్రతినిధులు శివశంకర్, మూర్తిప్రసాద్, రామాంజినేయులు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనందించాలి

తుగ్గలి, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంఘాలు అభివృద్ధి చేసేందుకు కెనడా దేశస్థులు డేవిడ్, డెబీ దంపతులు శిక్షణ ఇచ్చినట్లు సెక్రెడ్ డైరెక్టర్ తిప్పన్న తెలిపారు. తుగ్గలిలోని సెక్రెడ్ కార్యాలయంలో నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసిందన్నారు. దివ్యాంగులు ఆర్థిక వృద్ధి సాధించేందుకు, నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించారన్నారు. సమాజం దివ్యాంగులకు ఆటంకాలు కలిగించకుండా చేయూతనందిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని విదేశీయులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాను పెంచాలని దివ్యాంగుల సమాఖ్య నాయకులు మహదేవమ్మ, రంగస్వామి తదితరులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సెక్రెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెనడా దేశస్థులు

వినతి పత్రం

డవ నాయుడు ఘనంగా నిర్వహిం
వేడుకలు జరుపుకోవాల్సిఉం
క్తిగత పనుల నిమిత్తం కేఈ ఉదయం
ను బయలుదేరారు. విషయం తెలుసు
త్తికొండ, దేవనకొండ టీడీపీ నాయ
వనకొండ వద్ద కేఈ వాహనాన్ని నిలిపి
ట్ చేయించి శుభాకాంక్షలు తెలియచే
ఈ కార్యక్రమంలో పత్తికొండ టీడీపీ
లు నాగయ్యగౌడ్, బీటీగోవింద్, విజయ
రెడ్డి, దాదావలి, ఎరుకలచెరువు
, విజయబాస్కర్‌గౌడ్, రాజు, చిన్న,
య్య ఉన్నారు.

ాటీఎఫ్ నాగిరెడ్డి మృతి

కెర, నవంబరు 23: మండల
న మద్దికెర గ్రామానికి చెందిన యూటీ
ండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి(43) శని
మృతి చెందాడు. మండలంలోని బురు
మంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపా
ుగా పనిచేస్తున్న నాగిరెడ్డి గత 6 నెల
నారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక
చెందాడు. యూటీఎఫ్ నాయకుడు
నాగరాజు, నాగరాజు, చంద్రశేఖర్
ుతూ నాగిరెడ్డి మృతి ఉపాధ్యాయ
ికి తీరని లోటని అన్నారు.

ల పట్టణ కన్వీనర్‌లు బొమ్మన రవిరెడ్డి, వెంకట
నాయుడు, సత్యసాయి భజన మండలి సభ్యు
లు, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

'దివ్యాంగులు ధైర్యంగా ముందుకు వెళ్లాలి'

తుగ్గలి, నవంబరు 23: దివ్యాంగులు ధైర్యంగా ముందుకు వెళ్లాలని, అప్పుడే స్వశక్తితో జీవిస్తారని కెనడా దేశస్థులు డేవిడ్, డేబీలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలి సెక్రెడ్ కార్యాలయంలో దివ్యాంగులు సామాజిక ఆధారిత పునరావాసం అనే కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు ఒకరిపై ఆధారపడ కుండా స్వశక్తితో జీవనం సాగించాలని అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను సమాజంలో చిన్న చూపు చూస్తుంటారని, అలా చేయడం వల్ల వాళ్ల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా మూడు శాతం మాత్రమే ఉద్యోగాలు ఇస్తున్నా రని, 4 శాతాన్ని పెంచి ఉద్యోగాలు ఇవ్వాల న్నారు. 23 మండలాలకు చెందిన 9500 మంది దివ్యాంగులను 670 గ్రూపులు, 20 సమాఖ్య గ్రూపులుగా ఏర్పాటు చేస్తామన్నారు. దివ్యాం

మాట్లాడుతున్న కెనడా దేశస్థులు

గులు ఒకరిపై ఆధారపడకుండా స్వశక్తితో వారి సంపాదనపై జీవనం సాగేలా సెక్రెడ్ సంస్థ చేయూతను ఇస్తుందన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అందించి దివ్యాంగులను ఆదుకోవాలన్నారు. ఇలాంటి శిక్షణా తరగతుల వల్ల దివ్యాంగుల శక్తిసామర్థ్యాలు పెరుగుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెడ్ సంస్థ డైరెక్టర్ తిమ్మప్ప, లక్ష్మణ్‌నాయక్, శివశంకర్, మహాదేవి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

0.52K/s VOLTE 91% 8:55 A

'నవశకం సర్వే వేగ

మద్దికెరలో

మద్దికెర, నవంబరు 23: రాష్ట్ర ప్రభు త్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథ కాలు అందించాలన్న ఉద్దే శంతో నవశకం కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసిందని, ఆ సర్వేను వేగవంతం చేయాలని పంచాయతీ కార్య దర్శి నాగభూషణం అన్నారు. శనివారం మద్దికెర గ్రామం లో సర్వేలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికెర గ్రామంలో మొత్తం 3800 కుటుంబాలు ఉన్నా యన్నారు. 70మంది గ్రామ వలంటీర్లు సర్వే చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికి నాలుగుకార్డులు ఇవ్వడమే కాకుండా 9 సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. సర్వే వేగ వంతం చేయకపోతే లబ్ధిదారులు తీవ్రంగా నష్ట పోతారని అన్నారు. సర్వే ప్రతి ఇంటి దగ్గరకు

ంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు